క్లుప్తంగా

ఈవీఎంల పనితీరు పరిశీలన

చీరాల టౌన్: ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్‌లకు శుక్రవారం కమిషనింగ్ చేశారు. స్థానిక సెయింటాన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లోని ఈవీఎంలు, వీవీప్యాడ్స్, కంట్రోల్ యూనిట్‌లకు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు కమిషనింగ్ చేశారు. చీరాల అసెంబ్లీ నియోజకవర్గంలోని 218 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల్లో వినియోగించే బ్యాలెట్ యూనిట్లు 265, కంట్రోల్ యూనిట్లు 265, వీవీ ప్యాడ్స్ 327లకు కమిషనింగ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్వోలు నాసరయ్య, కృష్ణకాంత్, సెక్టోరియల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు



ఉప్పమాగులూరులో గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ

బల్లికురవ: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని సంతమాగులూరు సీఐ కే. నరసింహారావు కోరారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ఉప్పుమాగులూరు, వేమవరం, కోటావారి పాలెం, సోమవరప్పాడు గ్రామాల్లో కేంద్ర బలగాలతో పోలీసు కవాతు నిర్వహించి గ్రామస్తులతో మాట్లాడారు. ఎన్నికల్లో అలజడులు సృష్టిస్తే ఎంతటివారిపైనైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తుతో పాటు వెబ్ కెమెరాలు, సీసీ కెమెరాలు, ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ఓటర్లు సహకరించాలని సీఐ కోరారు. కార్యక్రమంలో బల్లికురవ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై సీ. బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లులో పోలీసుల కవాతు..



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని ఇంకొల్లు గ్రామంలో పోలీసు సిబ్బంది శుక్రవారం రాత్రి కవాతు నిర్వహించారు. ఇంకొల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బత్తుల శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో గంగవరం గ్రామంలో కవాతు నిర్వహించారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఉండేందుకు పోలీసులు కావాతు నిర్వహించారు. అనంతరం ఇంకొల్లు సినిమా హాలు సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్ఐ మల్లికార్జునతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు వల్లే పింఛన్‌దారులకు కష్టాలు



ఆసోది బ్రహ్మానందరెడ్డి

చినగంజాం: పింఛన్‌దారులు మండటెండలో బ్యాంకుల చుట్టూ తిరగలేక అవస్థలు ఎదుర్కొంటున్నారని.. వారికి కష్టాలు తెచ్చిపెట్టింది చంద్రబాబేనని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా వేకువజామునే తలుపు తట్టి నగదును లబ్ధిదారులకు అందించే విధానానికి వ్యతిరేకి అయిన చంద్రబాబు ఎలాగైనా వారిని తప్పించాలనే దురుద్దేశంతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పింఛను లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేశాడన్నారు. అతని నిర్వాకం వల్ల లబ్ధిదారులు ప్రాణాలు సైతం కోల్పోయే పరిస్థితి దాపురించిందన్నారు.

పర్చూరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి



పర్చూరులో ప్రచారం నిర్వహిస్తున్న బాలాజీ సతీమణి యడం హరిత



సోపిరాలలో ప్రచారం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ సోదరి యడం లక్ష్మి



వలపర్ల వడ్డెర కాలనీలో ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు

- జోరుగా వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం

కారంచేడు: ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీని, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై మీ ఓట్లు వేయాలని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రమైన కారంచేడు దిబ్బలపాలెం, ఎన్టీఆర్ నగర్, రంగయ్యపేట ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తేళ్ల చింపిరమ్మ, దగ్గుబాటి రామన్న, గొట్టిపాటి పున్నయ్య, పాదర్తి వెంకటరత్నం, నూర్ బాషా మీరయ్య, ఊటుకూరి రమేష్, పోతిన రంగయ్య, మైలా సంజీవ, పోతిన వాసు, నందిపాటి సుబ్రమణ్యం, నంగలం పిచ్చియ్య, ఊటుకూరి రమేష్, యార్లగడ్డ కృష్ణయ్య, యార్లగడ్డ రాఘవయ్య, స్థానిక నేతలు పాల్గొన్నారు.

మార్టూరు మండలంలో ఊపందుకున్న ప్రచారం..

మార్టూరు: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం శుక్రవారం మండలంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. మార్టూరు రామ్‌నగర్ కాలనీలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 13 వ తేదీ జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను సీలింగ్ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాల్సిందిగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నాగండ్ల మరియమ్మ, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, వార్డు నంబరు రవితేజ గొట్టిపాటి ఆనంద్, గొట్టిపాటి ప్రేమయ్య, మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషావలి, రాజా నాయక్, అట్లూరి సుకుందరావు, సులేమాన్, బండి బాబు, చిన వెంకటేశ్వర్లు, కొండ మస్తాన్, కరిముల్లా, చిమ్మిరిబండ శ్రీను, కొమెర సుబ్బయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వలపర్ల గ్రామం వడ్డెర కాలనీ వలపర్ల, ద్వారకపాడు గ్రామ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ యడం బాలాజీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చినగంజాం: మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి చట్టసభలలో ప్రాధాన్యతనిచ్చిన జగన్‌మోహనరెడ్డి గెలిపించుకుందామని పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ సోదరి యడం లక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె చినగంజాం మండలంలోని సోపిరాల గ్రామంలో రెండో రోజు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బాగంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్ళి రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తన సోదరుడు యడం బాలాజీ పోటీ చేస్తున్నారని ఆయనను గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్, ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, ఎస్ సుబ్బారెడ్డి, పర్వతరెడ్డి వెంకయ్య, ఏ శ్రీనివాసరెడ్డి, పఠాన్ సుభాని, ఎస్కే షాహిదా, కరిముల్లా, ఎస్ రామకృష్ణ, ఏ శ్రీరామకృష్ణ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ముస్లింలకు మేనిఫెస్టో వివరిస్తున్న మస్తాన్ వలి

ఇంకొల్లు (చినగంజాం): మంచి వ్యక్తిత్వం ఉన్న బాలాజీకి రాబోయే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించుకుందాం అని ఇంకొల్లు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా మండల కేంద్రమైన ఇంకొల్లులోని డీఎన్‌టీ కాలనీ, వైశ్యబజార్, బొడ్డురాయి బజార్‌లలో గడప, గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వైఎస్సార్‌సీపీ మానిఫెస్టోను గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బండ్ల వెంకట సుబ్బారావు, షంషుద్దీన్, ఎలియాజర్, కృష్ణుడు, మస్తాన్ వలి, షమీం, మాలిక్, వందనం, తిమోతి, శివ,లోకయ్య, బాలకృష్ణ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింలంతా వైఎస్సార్ సీపీని గెలిపించాలి..

ముస్లింలంతా ఐక్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి అన్నారు. శుక్రవారం ఆయన పర్చూరు మండలం ఉప్పుటూరు మసీదు వద్ద మత పెద్దలతో సమావేశం అయ్యారు. బీజేపీ అదికారంలోకి వస్తే ముస్లింలకు కష్టాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మసీదు పేష్ ఇమాం షేక్ అబ్దుల్ రవూఫ్, మౌజన్ షేక్ మీరా సాహెబ్, షేక్ అమీర్,షేక్ జానీ బాషా, షేక్ ఇబ్రమ్, షేక్ సింగా సాహెబ్ పాల్గొన్నారు.

- పేదలకు సాయం చేయడంలో ముందుండే బాలాజీని రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పర్చూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి యడం బాలాజీ సతీమణి యడం హరిత కోరారు. శుక్రవారం రాత్రి ఆమె పర్చూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 3,4,5 వార్డులలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి, సర్పంచ్ మల్లా అంజమ్మ, నాయకులు ఒగ్గిశెట్టి ప్రసాద్, కోట శ్రీనివాసరావు, షేక్ అఫ్సానా బేగం, షేక్ జిన్నా, ఆకుల హేమంత్, గాజుల రమేష్, కంచెనపల్లి రమేష్, ఒట్టెం విజయ, షేక్ కాలేషా, షేక్ బాజి, షేక్ అహ్మద్ అలి, షేక్ కరిముల్లా, షేక్ జాని, షేక్ మహబూబ్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.



మార్టూరు రామ్‌నగర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కారంచేడులో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీలు



ఇంకొల్లులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

పేదలకు, పెత్తందార్లకు జరుగుతున్న ఎన్నికలివి



ఫ్యాన్ సింబల్ చూపిస్తున్న కరణం వెంకటేష్

- చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్



మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల టౌన్: పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి.. పేదల తరఫున సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిలబడితే పెత్తందార్ల పక్షాన చంద్రబాబు నిలబడుతున్నాడని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం చీరాల మండలంలోని తోటవారిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రం అమలు చేయలేని పథకాలను జగనన్న మన రాష్ట్రంలో అమలు చేసి అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడన్నారు. కూటమి సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను మోసం చేయడమే అని తెలిపారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవతుందన్న మహానుభావులు ఇప్పుడు మేం కూడా సంక్షేమం అందిస్తాం అంటున్నారని, అప్పుడు సింగపూర్ అవుతుందా అని ప్రతిపక్షాలనుద్దేశించి ఆయన ఎద్దేవా చేశారు. మీ ఇంట్లో పథకాల లబ్ధి జరిగితేనే ఓటు వేయండని అడిగిన దమ్మున్న నాయకులు సీఎం జగనేనని తెలిపారు. చంద్రబాబు పెట్టిన మేనిఫెస్టో ఒక పెద్ద మోసం అన్నారు. మీరంతా సీఎం జగన్ చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో చీరాల అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను, ఎంపీగా నందిగం సురేష్‌కు రెండు సార్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, వైఎస్సార్ సీపీ నాయకులు బీ శివ పార్వతి, బీ జ్వాలా నరసింహం, మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, బూత్ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

వెంకటేష్ గెలుపు..
చీరాల అభివృద్ధికి మలుపు



ఇంటింటి ప్రచారంలో కరణం గీత, గోరంట్ల సుధారాణి


- ఎన్నికల ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు
- కొణిజేటి చేనేతపురి కాలనీలో ఇంటింటి ప్రచారం




వృద్ధుడికి కరపత్రం అందిస్తున్న కరణం గీత, కుటుంబ సభ్యులు

వేటపాలెం: వైఎస్సార్ సీపీ చీరాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం ద్వారా చీరాల నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చని వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కుమార్తె గోరంట్ల సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొణిజేటి చేనేతపురి కాలనీలో కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలుకరించి ఈ ప్రభుత్వంలో పేద కుటుంబాలకు జరిగే మేలు, అభివృద్ధిని గూర్చి వివరించారు. సీఎం జగన్ పేద పక్షపాతి అన్నారు. సంక్షేమ పథకాలన్ని మహిళలకే నేరుగా అందిస్తున్నారని గుర్తుచేశారు. మహిళా స్వావలంబనతోనే సమాజం అభివృద్ధి చెందుతుందనే సదాశయంతోనే మేనిఫెస్టోలో సింహభాగం మహిళలకు కేటాయించారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి కొన్ని పార్టీలు సాధ్యం కాని హామీలతో వస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మీ, దోగుపర్తి జయరాములు, చేదోళ్ల నారాయణ, చిన్నం రాఘవ, సాలార్ బెగు, టైలర్ శివ, పల్ల లింగమూర్తి, ఆకర్తి పెరుమల్లు, మురగోడు శ్రీను, అండగుండా ప్రవీణ్, మల్లెల లలిత రాజశేఖర్, మల్లీ వైష్ణవి, గోలిస్వాతి, వాసిమళ్ల బ్రదర్స్ పాల్గొన్నారు.


రెండో రోజు బ్యాంకులో క్యూకట్టిన వృద్ధులు



కొప్పరపాడు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో దుమిగూడిన పింఛన్ లబ్ధిదారులు



పింఛన్ కోసం వృద్ధుడిని బైకుపై తీసుకువచ్చిన బంధువు



కారంచేడు ఆంధ్రా బ్యాంకులో పింఛన్ల కోసం వృద్ధుల అవస్థలు

బల్లికురవకారంచేడు: : అవ్వాతాతలకు వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి నెల ఒకటో తేదినే ఇంటింటికి పింఛన్ సొమ్ము అందించారు. అవ్వాతాతలను ఇబ్బందులు గురిచేయాలని విషం కక్కిన చంద్రబాబు ఆయన సన్నిహితుడు నిమ్మగడ్డ రమేష్ కుమార్‌తో కలిసి గత నెలలో వలంటీర్ ద్వారా పింఛన్ పంపిణీని నిలుపుదల చేయించారు. అప్పటినుంచి లబ్ధిదారులకు కష్టాలు ఆరంభమయ్యాయి. 21 గ్రామ పంచాయతీలు, 13 శివారు గ్రామాల్లో వివిధ రకాల పింఛన్లను 7860 మంది పొందుతున్నారు. వీరిలో దివ్యాంగులు మంచాలో ఉన్న వృద్ధులు 1777 మంది ఉండగా మిగిలిన వారందరికి సొమ్ము బ్యాంకు ఖాతాలకు జమచేశారు. మండలంలో బల్లికురవ, కొణిదెన, ఉప్పుమాగులూరు, కొప్పరపాడు, పెద అంబడిపూడి గ్రామాల్లో మాత్రమే బ్యాంకులు ఉన్నారు. శుక్రవారం రెండో రోజు పింఛన్ సొమ్ము పొందేందుకు ఉదయం 9 గంటలకే బ్యాంకుల వద్దకు వచ్చి క్యూ కట్టారు. తీరా బ్యాంకు వద్దకు వచ్చిన తదుపరి మీ ఎకౌంట్‌లు లావాదేవిలు లేవని ఆధార్ లింకు కాలేదని, మినిమం బ్యాలెన్స్ లేదని చెప్తూ బ్యాంక్ అధికారులు అకౌంట్ అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. పండుటాకులమైన తమపై చంద్రబాబుకు ఇంత కక్ష ఏమిటిని శాపనార్థాలు పెడుతున్నారు. కొందరు వృద్ధులు ఆటోలు, కుమారులు, బంధుగణం సహాయంతో బైకుల మీద అష్టకష్టాలు పడి బ్యాంకు మెట్లు ఎక్కుతున్నారు. ఈ కష్టాలు పగ వాళ్లకు కూడా వద్దని రోదిస్తున్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

మార్టూరు: ఓ యువతి అదృశ్యమైన విషయమై మార్టూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పోలీసుల వివరాల మేరకు.. మార్టూరు శాంతినగర్ కాలనీకి చెందిన గన్నవరపు ధనలక్ష్మి కుమార్తె గన్నవరపు లక్ష్మీ భవాని (19) గత నెల 30వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుమార్తె ఆచూకీ కోసం బంధువుల పరిచయస్తుల వద్ద ప్రయత్నించిన ధనలక్ష్మి ఆచూకీ తెలియరాక పోవడంతో శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నరసింహారెడ్డి



అలవలపాడులో ప్రచారం చేస్తున్న నాయకులు

అద్దంకి రూరల్: జగనన్నతోనే రాష్ట్రం సంక్షేమాభివృద్ధి సాధిస్తుందని అద్దంకి వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 20 వవార్డు ఎన్టీఆర్ నగర్ కాలనీలో పర్యటించారు. ఈ వార్డులో ఇంటింటికి తిరుగుతూ జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలను కాలని వాసులకు వివరించారు. వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌కు రెండు సార్లు ఫ్యాన్‌గుర్తుపై బటన్‌నొక్కి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్‌లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

జే.పంగులూరు: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని, బాపట్ల పార్లమెంట్ ఎంపీగా నందిగం సురేష్‌ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, మండల స్వయంపు హనుమంతురావు, యువ నాయకుడు త్రివేణ్ కుమార్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థిచారు. మండల పరిధిలోని అలవలపాడు గ్రామంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గ్రామంలోని ప్రతి గడపకు తిరిగి ఎన్నికల మేనిఫెస్టోను అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నన్నేసాహెబ్, గ్రామ నాయకులు రమణారెడ్డి, వెంకటరామిరెడ్డి, యల్‌వి కృష్ణారెడ్డి, నరేంద్ర, గాలిబుడే, రామారావు, శేషయ్య, పెద్దన్న, హరీష్‌రెడ్డి, మస్తాన్ వలి పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తులు

చీరాల రూరల్: మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చడం మంచి పరిణామమని సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్ నాజ్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారని, కానీ న్యాయవాదుల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచిపరిణామమని కొనియాడారు. చలివేంద్రానికి తమ సహకారం కూడా అందిస్తామని న్యాయమూర్తులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ బాబు మాట్లాడుతూ నాశన చంద్రశేఖర్ జ్ఞాపకార్థం అతని కుమారుడు న్యాయవాది నాశన రామ కోటేశ్వరరావు తన తండ్రి పేరుతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బోయిన శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కొటిక ఉదయ భాస్కర్, న్యాయవాదులు పాల్గొన్నారు.